

చిన్నకథ:

గాలిమేడ



రచన: జి. రామకృష్ణ

ముకుందరామయ్య తీరిగా లుదుగులుపేసుకుంటూ, చేతికర్ర ఒకసారి నేలపై తాటిస్తూ, మరోసారి గాలిలో త్రిప్పుతూ పార్కులోకి ప్రవేశించాడు.

ఆయన కోసమే ఎదురుచూస్తున్న జోగిరాజు నెమ్మదిగా చిరునవ్వులు పరుగులు తీస్తూ ముఖంపై అల్లరిచిన్న ముసలితలతో దోబూచులాడాయి. తానుకూర్చున్న సిమెంటు బల్లపై వుత్తరీయంతో కొట్టి పెట్టిదుటిప్రక్కకు జరిగాడు.

'ఏంముకుందరామయ్యా! ఇవ్వాళ మహా జోరుగా వుంటే వ్యవహారం?' అని అభ్యాసించాడు. ఆయన కంఠంలో ఏదో చెప్పరాని ఆత్మీయత, అనుబంధం పుట్టిపడుతున్నాయి.

వృద్ధమిత్రుని ప్రక్కనే కూర్చుంటూ 'కాకేనయ్యా! జోరామరి జోరా. నాకేంతక్కువ? అది పరేగాని నీవొచ్చి ఎంతసేపయింది జోగిరాజు?' పరామర్శించాడు. మాటలలో నిండుతనం కనుపిస్తుంది.

'మూడు ముకుందరామయ్యా! నీకేం మహారాజవి. మహాలక్ష్మి వంటి కోడలు, శ్రీహరి వంటి కొడుకు. ఆయన సంపాదిస్తాడు. ఆవిడ నీకువిందులు ఆరగింపచేస్తుంది. ఇక్కడ చెట్లు కూడ సరిగా లేని యీ పార్కులో నీకోసం ఒక నరమానవుడు కాపుకూర్చుంటాడన్న సంగతి గుర్తుకొస్తుందా?'

ఆ మాటలు వింటున్నప్పుడు ముకుందరామయ్య పళ్ళిమావ క్రుంగిపోయే సూర్యుడిపైకి పురకలు తీస్తున్న నల్లమబ్బునంక తదేకంగా చూడసాగాడు.

చూపులు అలాగే నిగిడించి వుంచిన ముకుందరామయ్య భుజం తడుతూ 'ఏవిటావాలకు ముకుందరామయ్యా! కోడలు పెట్టిన పరమాన్నం నాలుకమీద మంచి పోలేదా?' అడిగాడు జోగిరాజు.

ముకుందరామయ్య వేదాంతిలా నవ్వాడు. కలగంటున్న వాడిలా పైకిచూస్తూ ఒక్క మాటచెబుతాను విను. మా కోడలు లలితమ్మ వుంది చూశావ్! అక్షరాలా మహాలక్ష్మి అంటే నమ్ము. నాకేం తక్కువ. ఎన్ని సంబంధాలు చూసి నిర్ణయించా నుకుంటున్నావ్ అబ్బాయి ప్రసాదం వున్నాడే, వాడికి నేనంటే వెర్రి ప్రేమ. వాడి వెళ్ళి విషయంపూర్తిగా నాపైనే పడితేకాదు. వాడితల్లి అదృష్టవంతురాలు కాదయ్యా. పెళ్ళయితే చూసిందిగాని కొడుకు కాపురం పెట్టాక వాడి దగ్గరవుండే భాగ్యం లేకుండానే వెళ్ళిపోయింది.....'

'ముకుందరామయ్యా! ఆవిడకేం..అదిలక్ష్మి. పనుపుకుంకుమిలతో దాటిపోయింది' అన్నాడు, మధ్యలో జోగిరాజు ఆపిణ్ణి ఎప్పుడూచూడక పోయినా.

'ఇంకా రెండు రోజులకు కన్నుమూస్తుందనగా నన్ను కోడలి చేతిలో పెట్టిపోయిందయ్యా' అన్నాడు ముకుందరామయ్య.

వెంటనే జోగిరాజు అందుకుని 'అందుకే మీకోడలు నిన్నుకన్నవ్వుల్లోపెట్టి పూజిస్తోంది' అన్నాడు!

'అవును నాకేం తక్కువ. చెబితే ఆశ్చర్యపోతానుకో. అసలేమయిందంటే మావాడి సంగతి తెలిసి మావియ్యంకుడు నాదగ్గిరికి వచ్చాడు. నేను స్పష్టంగా చెప్పా—అమ్మాయి అందంగా ఉండాలి, పనిమంతురాలు, గుణవంతురాలు కావాలి—అని. అప్పుడు మాయంకుటావిడ అంటగిదా—పిల్లను చూసుకోవటంలో నారుగా అప్పగారు. ముందుగా ఈ వరాలే విటీ మరీ చోద్యం. అంతా విరగబడినవ్వాం. తర్వాత పిల్లను చూసుకోడానికి గంటబారు వెళ్ళాం. మా ప్రసాదాన్ని రమ్మంటేరాలేదు. పెద్దవాళ్ళు మీకన్నా నాకేంతెలుసనన్నాడు. పిల్లనుచూశాం. కళకళలాడుతూ లక్ష్మీదేవిలా వుంది. అన్నీ మాట్లాడుకున్నాం. తర్వాత లాంచనంకోసం మావాణ్ణి వియ్యంకుడొచ్చి ఒకసారి గుంటూరు తీసుకువెళ్ళాడు. మంచి ముహూర్తంచూసి అంగరంగవైభవంగా వివాహము జరిపాం....'ముకుందరామయ్య చెప్పుకు పోతున్నాడు. ఆయనలో వుత్సాహం పొంగులెత్తుకు వస్తోంది. ఇంకా ఎన్నో చెప్పాలని తొందరపడుతున్నట్లు తోస్తుంది.

'ఇదివరకు ఈ సంగతి చాలాసార్లుచెప్పావు గదయ్యా!' అన్నాడు జోగిరాజు.

ముకుందరామయ్య ఆ మాట లక్ష్యపెట్టనట్లుగా అదే ధోరణిలో సాగిపోతున్నాడు: 'ఎన్ని తడవలు చెప్పినా నీకు సరిగా గుర్తుండదు. అన్నట్టు అసలు సంగతి చెప్పడం మరిచిపోయా. ఇవ్వాళ మామనవడు బాబిగాడిపుట్టిన రోజు. వేనంటే వాడికిచల్లనూలిన చమురు. తాతయ్యా నాకు సైకిలుకోసమంటే వొన్న కొనటంలేదు, నువ్వన్నా కొనిపెట్టవూ అని రోజుకు రెండుసార్లయినా అడుగుతాడు.'

'ఒక్కగానొక్కమనవుడు. ఆ మాత్రం కొనియివ్వలేవటయ్యా! సైగా గట్టి పించను దారువి. ఇరవై రూపాయలు నీవికాదనుకుంటే మాంచి సైకిలు వస్తుంది' సలహా యిచ్చాడు జోగిరాజు.

'సాంతంవినకుండానే ఏమిటేమిటో చెప్పేస్తున్నావయ్యా. వినుమరి.... మా మనవడితో సరేలేరాబాబి. అలాగే కొంటానన్నా.' వాడు సామాన్యుడా! ఎప్పుడిస్తావని నిలదీశాడు. నీ పుట్టిన రోజుకు ప్రజెంటేషనుగా ఇస్తానన్నా.

'ఘాట నిలబెట్టు కున్నావా'

'నే నెవర్నీ? ముకుందరామయ్యనయ్యా!' నిన్న మధ్యాహ్నం పించను అందింది. ఇవ్వాళ్ళ ప్రొద్దున్నే బజారువెళ్ళి సైకిలుతీసుకున్నా. మామాబాబిగాడి సంతోషం చెప్పలేవోయ్. మా కోడలు లలితమ్మ కూడా చాలాఆనందించింది. చుట్టు పట్ల అందరితో సంబరంగాచెప్పింది వుండబట్టలేక. మా ప్రసాదంఅన్నాడు కొడుకుతో—'బలేవాడివిరా, తాతయ్యనడబాయించి సైకిలు సంపాదించావురా—అని'.

'మొత్తంమీదమాట తీర్చుకున్నావయ్యా! పిండినంటలేచేయించావ్' చెప్పాడు కాబు'అడిగాడు జోగిరాజు.

'చూడు జోగిరాజు మాలలితమ్మదిలవృతహస్తం. ఆమెచేత్తో వచ్చుగడ్డినలిపిపెట్టినా చెప్పలేని రుచివస్తుంది—'

ఆయన మాటకు జోగిరాజు అడ్డువచ్చి 'నీ వనస బంగారంగానూ...పిండివంట లేచిపో చెప్పవయ్యా దేవుడా అంటే అవన్నీచెబుతావెందుకయ్యా' అన్నాడు.

'అదే ముఖ్యమోయ్ జోగిరాజు. సరేవిను. ఇవ్వాళ రెండూ నాకిష్టమైనవంటకాలే. పెరుగుగారెలు, సేమ్యాపాయశం. అబ్బతినలేకపోయానన్నకో. మాకోడలు మరీమరీ బలవంతానతినిపించింది. మారువడ్డసమైన మారువడ్డన. నేనంటే చెప్పలేనిఅభిమానమోయ్ జోగిరాజు.

'ఏం అదృష్టవంతుడవయ్యా ముకుందరామయ్యా! ఇంతకాలంగా మనం ఈ పార్కులో కలుసుకుంటున్నాం గద! అప్పమిత్రులమయా ముగద! నన్ను కూడా విందుకు పిలిస్తేఏం పోయిందయ్యా?'

ఈ ప్రశ్న వస్తుందనుకోలేదుముకుందరామయ్య.

'పిలుస్తానుండవయ్యా! నీకు అలాంటి యింటాంట విందు బరువుతామనుకున్నావా?' అన్నట్టు అతిథుల్ని గౌరవించడంలో మా లలితమ్మను చెప్పమంటాకర్ని చెప్పాలి. ఆ ఆదరం, ఆమన్నన ఎలాసేర్చుకుంది! నిన్ను తప్పకుండా పిలుస్తానయ్యా జోగిరాజు.'

'ఏంపిలుస్తావో, యెవో! పోనీ యిదిగో జోగిరాజు ఇవ్వాళ మాయింటికిరా, వచ్చిమా అబ్బాయినీ, కోడల్ని,మనవణ్ణిచూసిపోవన్న నా అనవాయె! అనలు వాళ్ళని ఒక్కసారికూడా చూడలేదు. ఇదిగో, యీపార్కులోపాయం కాలంపూట కలుసుకోడం.పిచ్చాపాటీమాట్లాడుకోవడం, ఎవరిదారినివాళ్ళు వెళ్ళిపోవడం!'

'అంతతేలిగ్గా కొట్టేస్తున్నావేమిటోయ్. ఇద్దరం పెద్దవాళ్ళం. రిటైరై కూర్చున్న వాళ్ళం. నిన్నుచూడండే, నీతో ఏరోజుసంగతులు ఆ రోజుచెప్పుండ్రే బ్రతకేలేనంటేనమ్ము జోగిరాజు....' ముకుందరామయ్య కంఠంలో అనుకోకుండా గద్దదికం వచ్చేసింది. వెంటనే సంబాళించుకున్నాడు.

ఇది గమనించని జోగిరాజు, 'అదికాదు ముకుందరామయ్యా! నీవు చెప్పిన సంగతులు వింటుంటే మీలలితమ్మను చూడాలని, పెద్దవాళ్ళ కాబట్టి దీవించాలని వుందయ్యా! ఇంటి అడ్రసు చెప్పావులే. కాని ఒక్కనాడైనా వెంటబెట్టుకొని వెళ్ళలేదయ్యా.'

'తొందరపడకు జోగిరాజు. మంచి సమయంకోసంచూస్తున్నా. అంతే...'

'సరేగాని రేపు కొంచెం పెందరాళేరావయ్యా! ఇవ్వాళ నీకోసం కళ్ళు కాయలు కాసేటట్లుచూశాను. ఇక బయలుదేర్దామా?' అడిగాడు జోగిరాజు.

ఇద్దరూలేచి పార్కుగేటువరకు కలిసివెళ్ళి అక్కడనుంచి ఎవరిదారిని వాళ్ళు తమ ఇళ్ళవైపు సాగిపోయారు.

వారిద్దరిదీ అతిచిత్రమైన స్నేహం.ఒక్కరోజు కలుసుకోకుండా వుండలేరు. అదేపార్కు, అదేబల్ల. మాటలుకూడా దాదాపు అవే.

ప్రతి సాయంత్రం కోసం ముకుందరామయ్య ఎదురుచూస్తూవుంటాడు. ఆయన మాటలకోసం జోగిరాజు చెవికోసుకుంటాడు.

* * *

తెలియకుండానే ఇరవైనాలుగు గంటలు గడిచిపోయాయి. సాయంకాలమయింది. జోగిరాజు ముందుగా నే వచ్చి కూర్చున్నాడు. అక్రితం రోజున చెప్పివుండడంచేత తానొ వచ్చేటప్పటికే ముకుందరామయ్య వచ్చి వుంటాడని జోగిరాజు అనుకున్నాడు. కాని తానువూహించింది తారుమారయింది. మామూలు పైనుంచాడాలయింది. పైన ఒక అరగంటకూడ అతికష్టంమీద గడిచింది.గంటయింది.

జోగిరాజుకు ఏమీ పాలుపోలేదు. మనసంతా కలతగావుంది. ఒక్కడే బల్లమీద కూర్చోలేకపోతున్నాడు. ఆలోచనలు పూపిరి సలపనీయడంలేదు. అతి ప్రయాసమీదవాటి బారినుంచి తప్పించుకుని ఒక నిర్ణయానికి వచ్చాడు.

లేచి నిలబడ్డాడు. అడుగులు చకచక పడుతున్నాయి. ఫిధులు త్వరత్వరగా వెనక్కు పోతున్నాయి.

జోగిరాజు అడ్రసు పదో సారి గుర్తుచేసుకున్నాడు. సరిగావేస్తున్నాడు. ఏధిపేరు అదే. ఇంటి నెంబర్లు పరీక్షగా చూసుకుంటూ ముందుకు సాగిపోతున్నాడు. తనకు కావలసిన నంబరు రాగానే ఆగిపోయాడు. గేటు తీసుకునిలోపలికి వెళ్ళాడు.

ఎదురుగా ఒకావిడ కనుపిస్తే,''ముకుందరామయ్యగారుండేది ఇక్కడేనా అమ్మా'అడిగాడు.

'అవునండీ! ఆ ప్రక్కవాటాలో' అని చెప్పింది. వింతగా చూస్తూలటు ప్రక్కకు నడిచాడు. లోపలినుంచి ఏవోమాటలు కొంచెం గట్టిగా వినబడుతున్నాయి. ఆశ్చర్యపడి, చలనం లేకుండా అక్కడే నిలబడిపోయాడు జోగిరాజు.

'అందర్నీ కూర్చోబెట్టి చాకిరీ చేయులేక చేతులు పడిపోతున్నాయి'. ఆ మాటలంటున్న యువతి కంఠంలో విసుగు, కోపం, నిర్లక్ష్యం, తనపడింపు కనుపిస్తున్నాయి.

పిల్లవాడి పిరుదుపాద కోపంతో చరుపు వేస్తూ ' నాప్రాణాలు కొరుక్కుతింటానికి యీవెధ వొకెడు' తిడుతోంది.

జోగిరాజు విస్తుపోయాడు.

'లలితమ్మా! వాణ్ణి ఎందు కలా కొడతావు తల్లీ!' నిమ్మదిగా వచ్చిన ఆ మాటలుముకుందరామయ్యవే. జోగిరాజు గుర్తుపట్టాడు.అంతా అయోమయంగా వుంది.

'అమ్మా, తల్లీ అని నువ్వేం మన్నించక్కర్లేదు. మీకంటికేనేం అంకాశమ్మలా కనుపిస్తున్నాను కాబోలు. మీఅబ్బాయిపిమ్మల్ని ఆడుక్కుండా నన్నుపెళ్ళిచేసుకున్నారనగా మీ బాధ.....కుంపటిమీద పాలు పొంగుతుంటే నన్ను పిలిస్తే మీపాపమేంపోయింది. కాఫీ ఎలా వస్తుంది!' గిన్నెలు దడదడా చప్పుడు అయ్యాయి.

జోగిరాజు తన చెవులు తానే నమ్మలేక పోతున్నాడు.

'లలితమ్మా! అలా అని నేనెన్నడు అనలేదే. నాకేంబాధలేదు. ఏదో పనిలోవుండి పాలవంక చూడలేదమ్మా. అయినా ఇప్పుడు నాకు కాఫీ వద్దులే అమ్మా!'అన్నాడు అంతతో సర్దుకు పోతుందేమోనని.

'మావెయ్యండి. నన్నువుద్ధరిస్తారా. నిన్న భోజనం మానేశారుగా. బ్రతిమాలడానికి ఇక్కడ ఎవ్వరూ తీరుబాటుగా కూర్చోలేదు. ఇప్పుడు షికారు స్నేహంఅయిపోయిందనేగా మీ యిది? మీరేమోషికార్లు తిరిగిరండి, ఆయనగారేమో ఏడు గంటలకు గాని యింటి ముఖం పట్టరు'.

జోగిరాజుకు మతిపోయినట్లయింది.ఇంకో ముకుందరామయ్య యింటికి వచ్చానేమోనను కున్నాడు. పార్కుతో విప్పినంగతులకు,ఇక్కడ వింటున్న వాటికి సంబంధమేలేదు.

సాహసించి తలుపు దగ్గరకు వెళ్ళి'ముకుందరామయ్యా! ముకుందరామయ్యా!' అని పిలవాడు.

తలుపు బడాలున తెరిచిన శబ్దంఅయింది. జోగిరాజు ఉలిక్కిపడ్డాడు. కోపంమూర్తీభవించిన ఒక యువతి తలుపుకు అడ్డంగాకనుపించింది. లావుగావుంది. చామనచాయ. స్త్రీసహజమైన లాలిత్యం అగుపించదు.

'ముకుందరామయ్య ఉన్నాడాండీ?' జోగిరాజు అడిగాడు.

ఇంతలో ముకుందరామయ్య నవ్వుతూ బయటికివచ్చి 'ఎంతసేపయింది జోగిరాజు నీవొచ్చి?' తాత్రుపాటుతో ప్రశ్నించాడు.

జోగిరాజు బరువుగుండెతోబదులు పలికాడు 'కొంచెం సేపయింది' అన్నాడు.

పీడుగుపడినట్లయింది ముకుందరామయ్యకి.

'అరే!మరి వెంటనేపిలవలేదే? నీవు నడుస్తుండు. నేను తర్వాతవస్తా' నూతిలోంచి పలుకుతున్నట్లు అన్నాడు.

జోగిరాజు పార్కుకు తిరిగి వెళ్ళి కూర్చున్నాడు.మనస్సుకలవరపెట్టపోయింది. ముకుందరామయ్య వచ్చేజాడకనిపించలేదు.

కాసేపుకూర్చొని జోగిరాజు ఇంటికివెళ్ళిపోయాడు!.

మరునాడు జోగిరాజువచ్చి బల్లపైనకూర్చోబోతుండగా అక్కడ చిన్న చీటి కనుపించింది. దానిపై నచిన్నరాయిపెట్టివుంచిఎగిరిపోకుండా చదువుకున్నాడు.

'జోగిరాజా! క్షమించు. ఇకరాలేను. అక్కడ నేనుకట్టుకున్న గాలిమేడ కూలిపోయింది.

ముకుందరామయ్య'

పదేపదే చదువుకున్నాడు.

కన్నీటి చుక్కలతో జాగితంమీద అక్షరాలు అలుముకు పోయాయి.

శ్రీ శ్రీ మహాప్రస్థానం....

(2వ పేజీ తరువాయి)

మాత్రల హెచ్చు తగ్గులతో పలురీతులు గల గీతాలు సృష్టించవచ్చును.

(1)లోకాలు,
భవభూతి శ్లోకాలు,
పరమేష్ఠి జాకాలు నామహోద్రేకాలు!
నా పూహాచాంపేయమాల!
రసరాజ్యడోల
నా పూపు శకేదారగౌర —వి

ఇది వచన గీతపు నడక గలది దీనినే పేరొక పాదపు కత్తిరింపుతో గేయము చేయవచ్చును.

లోకాలు, భవభూతి
శ్లోకాలు, పరమేష్ఠి
జాకాలు—నా మహోద్రేకాలు ...

ఈ విధపు విరపులతో చదివితే, వడక బోధపడును

(2)స్వర్గాలు కరిగించి,
స్వప్నాలు పగిలించి
రగిలించి రక్తాలు, రాజ్యాలు కదిపి—
ఒకడు తూరుపు దిక్కునకు!
—ఆశాయాతలు.

ఈ గీతాలు కొద్ది భేదముతో కన్నడ త్రిపదిలో సంపదించును ఉదాహరణకు మదీయము—

కైత చెప్పేవాడు కాకాలు లేకుంటె
పేతలేకనె చచ్చిపోతాడు, బ్రహ్మ—
వ్రాతచాలదు, తెలుగువాడ!

(3)ఈ అగ్నిపర్వాలు,
ఈ రక్తపాతాలు,
ఎలాగూ వచ్చాయి ఏమయితెకానీ!
ఈ సవసరంగంలో ఎగసనీ జీవాలు!
ఈ సమరం తుదిచూడక
ఇక నిలచిపోరాదు!
తిరుగులేని ప్రతిజ్ఞ తీసుకో రష్యా!
—గర్జించు రష్యా.

ఈ గీతము ఈ రకముగా పలుపోకడులు పోవుచున్నది. గతని బట్టి చదువవలెను.

సమ్మిశ్రగతి గీతాలు (6+8 మాత్రలు) 3+4 మాత్రలు విరుగుచు పడినేవాటిని మిశ్రగతి గీతా లనుకొంటిమి. ఇందుకు రెండింతలుగా అగుచున్న—6+8 మాత్రలకు విరుగుచు పడినే వాటిని సమ్మిశ్రగతి గీతాలు అందాము. రెండు త్రిమాత్రాకములుగా గాని ఒక షణ్మాత్రాకముగా గాని, నిలుచుగణము, రెండు చతుర్మాత్రాములుగా గాని, ఒక అష్టమాత్రాకముగా గాని నిలుచుగణము—పర్యాయమునవచ్చుచుండును. ఇట్టివి రగడలుగాని, జావడగీతాలుగాని వెడక వలసి యున్నవి. ఈ ''రకపుగీతాలు మహాప్రస్థానం''లో బదువరకు వున్నవి.

శ్రీశ్రీ ' ఋక్కులు' అనే కవితలో ఒక మూడు గీతాలను— మిశ్రగతి, సమ్మిశ్రగతి కలగాపులగముగా— కూర్చినారు.

ఉదా— ' 'కుక్కపిల్లా,
అగ్గిపుల్లా,
సబ్బుబిళ్లా—
హీనంగా చూడకు దేన్నీ!
కవితామయమేనోయ్ అన్నీ!''

మొదటి మూడు చరణాలు మిశ్రగతి, చివరి రెండు సమ్మిశ్రగతి. ఈ శీర్షికలోని కడపటి గీతాలు సమ్మిశ్రగతిలోనే నడిచినవి.

పోతే, నవకవిత, సంధ్యాసమస్యలు, పేదలు, అద్వైతం, దేశచరిత్రలు— అనేవి సమ్మిశ్రగతిలో నడిచేగీతాలు.

(1)కదిలేదీ కదిలించేదీ,
మారేదీ మార్చివేదీ,
పాడేదీ పాడించేదీ,
పెనునిద్దుర వదలించేదీ,
ముందుముందుకు సాగించేదీ,
పరిపూర్ణపు బ్రతుకిచ్చేదీ
కావాలోయ్ నవకవనానికి.
—నవకవిత.

ఇందలి ఏడుపాదాలును ఒకేవిధముగా నడిచినవి.

(2)ఆ సాయంత్రం...
లాక్షిలో బార్డాపేర్,
బ్రాడ్వేలో కాంచనమాల
ఎట కేగుటో సమస్య తగిలిం
దొక విద్యార్థికి
—సంధ్యాసమస్యలు.

ఎత్తుగడ పాదము, ముగింపుపాదము— వీటిలో రెండేసి చతుర్మాత్రాకములు. పడిమిపాదాలు మూమూలు. మూడోపాదము చివర త్రిమాత్రాకము నిలచినది. (దీనినివూదిపలుకవచ్చును)

(3) ఆంతేలే, పేదల బ్రతుకులు!
తిరిపెమునకు పిడికెడు మెతుకులు!
తెరువెరుగని దీర్ఘరాత్రిలో
తంపగిరెడి తలపుల గతుకులు!
—పేదలు

ఇది కల్పితమైన పాద నియమము వడకగల గీతము ఈ కవిత అంతా ఇట్లే నడిచినది 'దేశచరిత్రలు'కూడాయిటువంటిదే'అద్వైతం' లో పాదసంఖ్య ఐచ్ఛికము విశేషా లేమీలేవు.

మొత్తముమీద గరు లఘు విన్యాసము లోను, గణ నియమములలోను సడలిరచులు, సర్దుబాట్లు వున్నవి. ఐతే అవి క్లేశమును కలిగించవు. పద్యాలలోనే, అప్పకవుల వంటి మహాలక్షణికులే యిట్టి ప్రాధమికదోషాలు— అవలవి దోషాలు.తే—చేసివున్నారు ఇంగ్లీషు' హిందీ మొదలైన భాషలలో యిట్టిసర్దుబాట్లు ఏరాళముగా కలవు

వచనాలు

''మహాప్రస్థానం''లోని తక్కిన కవితలు (ఒకపది)—పట్టి వచనాలు. వాటికి ఏపేరు పెట్టినా, అవి ఒక ఛందో ధర్మమునకు లొంగనివి.

'పద్యము' అంటేపాదనియమముకలది— అని తాత్పర్యము. పాదనియతికి తూకపురాళ్లు గణాలు—నిసర్గగణాలుగాని, ఉపగణాలుగాని, అక్షరగణాలుగాని, మాత్రాగణాలుగాని, లేక మాత్రేతరదచంద్రగణాలు గాని.

గురు లఘు విన్యాసముతో గణాలు ఏర్పడుచున్నవి.

వృత్తములు' అందలి భేదములు,జాతులు, ఉపజాతులు, వైతాళీయ భేదములైన రగడలు (గేయములు)—అన్నీ పద్యశబ్ద వాచ్యములే— పాదనియమము గలవే. తక్కిన రచనగద్యము (వచనము)

ఐతే, వచనములలో నడుచు పద్యమునకు, పద్యపువాసనగల వచనమునకు నడుమ—ఒక విధమైన రచన అనాదిగానే వున్నది. కొంత లయాన్వితమైన ''వచనాలు'' వున్నవి. అవి యిటీవలి కాలమున ఒహారీతుల ప్రచారము గొన్నవి. వాటి విహారము మంచ తూరి చేయుదము.

మా అభిమానులందరికి సుఖసౌభాగ్యప్రదమైన - సంక్రాంతి కోరుచున్నాము!

ఫ్రీ హోల్డు నివాసపు ప్లాంట్లు

వాయిదాల పద్ధతిలో

మా నూతన సృష్టి

చిత్రసీమ * ప్రసాద్‌నగర్
చాణుక్యపురి * పద్మానగర్-4

* జంట నగరాల చుట్టూ మిక్కిలి ఆహ్లాదకరమైన నివాసపు కాలనీలు!
* ఈ సదవకాశము తిరిగి రాదు!!
* ప్లానులు శీఘ్రంగా భర్తీ అవుతున్నవి!!!

మిగతా వివరములకు మీ అభిమాని కాలనైజర్లను సంప్రదించండి!

కే. నాగభూషణరావు అండ్ కే. సత్యనారాయణ

ఫోన్: 34322 చెమిండ్ ఎంటర్‌ప్రైజెస్,
Grams: "Colonizers" 4-0-37, లాల్‌బహదూర్ స్టేడియం,
హైదరాబాద్-1.

మా కాంతాదారులకు, శ్రేయోభిలాషులకు

సంక్రాంతి శుభాకాంక్షలు

అందజేయుచున్నాము.

లారీలు, బస్సులకు సరసమైన వడ్డీతో ఫైనాన్సు చేయగలమని సంతోష పూర్వకముగా తెలియజేయుచున్నాము,

1. శ్రీరామ మోటారు ఫైనాన్సు కార్పొరేషన్.
2. శ్రీ భాస్కర ఫైనాన్సు కార్పొరేషన్.
3. శ్రీ రామచంద్ర జనరల్ ఫైనాన్సు కార్పొరేషన్.
4. శ్రీ రామదాసు ఫైనాన్సు కార్పొరేషన్.

దివాన్ బిల్డింగ్సు, రామారావుపేట,
కాకినాడ-1. (తూ. గో. జిల్లా)

(ప్రభాత్)

సంక్రాంతి శుభాకాంక్షలు

మీకు మెలిమి రకపు
వెల్డెడ్ వైర్ మెష్
అంటే...కమ్మీల
అవసరమైతే
వరిరోదనంతోనూ
పవిన యంత్ర పరికరముతోనూ
నిపుణుల ఆధ్వర్యాన
మొట్టమొదటనే తయారుచేయుటకు అరంభింపబడినవి

WELDED "Irc" FABRIC

Welded Wire Mesh

అడిగి కొనండి
ఇండియన్ రీయిన్ ఫోర్సింగ్ కం.

ఎ.20, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, మద్రాసు-32
ఫోన్: 801989 (గ్రాము: రీయిన్‌ఫోర్స్)

1. దక్షిణ ప్రాంతమునకు సెల్లింగ్ ఏజంట్లు: మెస్సర్స్. రాజపాళయం ఏజన్సీస్, నం. 8, జి. ఎస్. టి. రోడ్డు, గిండి, మద్రాసు-32. ఫోన్: 801651.
2. తెలంగాణా ఏరియా మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు మరియు మద్రాసు సిటీకి డీలర్లు: మెస్సర్స్. స్వాతివీర్ వేర్ హౌస్, 356/357, రాయపుటెట్ హై రోడ్, మద్రాసు-3. ఫోన్: 34661.
3. మైసూరు స్టేట్‌కు, తెలంగాణా ఏరియాకు ఏజంట్లు: మెస్సర్స్. పి. రాజన్ అండ్ బ్రదర్స్, 13, మలవళ్ళి రామారావు విధి, బెంగుళూరు-2. ఫోన్: 27766.

తంతి. BLUEMOUNT ఫోన్: 33431 & 23192

నూతన సంక్రాంతి శుభసమయమున
మా ఖాతాదారులకు మా శుభాకాంక్షలు
అందజేస్తున్నాము.

మెస్సర్స్. నాథం & కో.,
ప్రొప్రయిటర్: ఆర్. ఆర్. నాథం
హైడ్రో (బెల్లపురంగు), ఇతర కెమికల్స్ సప్లయిచేయువారు
151, అణ్ణాపిళ్ళైవీధి, మద్రాసు-1.

"సంక్రాంతి శుభసందర్భమున రైతు సోదరులకు, పారిశ్రామికులకు, మా కాంతాదార్లకు, శ్రేయోభిలాషులకు మా శుభాకాంక్షలు"

చౌదరి అగ్రికల్చరల్ ఏజన్సీస్

హెడ్డాఫీసు: ఫోను నెం. 971 మెయిన్ రోడ్, రాజమండ్రి.
బ్రాంచీలు: 1) ఫోను నెం 728 మెయిన్ రోడ్, కాకినాడ. 2) ఫోను నెం. 75716 మహాత్మాగాంధీరోడ్డు, సికింద్రాబాద్-3.

దిగువవాటికి ఏజంట్లు, డిస్ట్రిబ్యూటర్లు మరియు అధికారము పొందిన డీలర్లు:
జనరల్ ఎలక్ట్రికల్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లి.,
సీమన్సు ఇండియా లిమిటెడ్.
ఇ. ఐ. డి. ప్యారీస్ లిమిటెడ్.
ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్.

దిగువవాటికి స్టాకిస్టులు:
డి. పి. యఫ్. పంపులు. లైటింగు ఎక్విప్‌మెంట్లు, సీలింగు ఫానులు, ఎలక్ట్రికల్ వైర్లు మరియు స్లిప్‌రింగ్ మోటార్లు.

(EDWIN)

మా ఖాతాదార్లకు హితైషులకు ఎల్లరకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు

Jaga BUTTONS Greet You FOR PONGAL

ఉత్పత్తిదార్లు:
జాగా బటన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
మేట్టుపాళయం రోడ్డు, కోయంబత్తూర్.
ఫోన్: 22632 తంతి: Ivrynute

తెలంగాణా జిల్లాలకు ఏజంట్లు:
ప్రభాకర్ ఏజన్సీస్, విజయవాడ.
తెలంగాణా జిల్లాలు మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు:
విజయ ఏజన్సీస్, విజయవాడ

కొలే బిస్కట్లు ప్రతి కుటుంబానికీ...



ఆ సుప్రసిద్ధ ద్వయం
థిన్ ఆరోరూట్
మరియు
గ్లూకోజ్

కొలే బిస్కట్ కం. ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా-10.
PPS/KB19/368